నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 09, జూన్ 2024 పేజీలు: 04


# కబ్జా కోరల్లో వేములపల్లి చెరువులు..

- కనుమరుగవుతున్న చెరువు ఆనవాళ్లు..

వేములపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 07:

నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని నియామత్ ఖాన్ చెరువు, చిన్న చెరువు కొన్ని సంవత్సరాల నుండి పంట పొలాలకు, భూగర్భ జలాలు పెరిగి త్రాగు నీటికి జీవనాధారంగా విరజిల్లుతు ఉండేవి.కానీ కొన్ని సంద ర్భాలలో వేసవికాలం సమీపించిన సమయంలో చెరువులోని నీటి నిలువ లు తగ్గిన క్రమంలో కొంతమంది చెరు వు చుట్టూ ప్రక్కల పంట పొలాలు ఉన్నటువంటి వారు మరియు ఊరిలోని కొంతమంది వ్యక్తులు నీటి నిల్వాలు తగ్గిన చెరువు ప్రాంతంలో చెరువుని కబ్జా చేసి పొలాలుగా మార్చి సేద్యం చేయడంతో రోజురోజుకీ చెరువు ఆనవాళ్లు తగ్గుతుండడంతో చెరువు ద్వారా త్రాగు,సాగు నీటిపై ఆధార పడి బతికే ఊరి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లో తెలంగాణలోని చెరువుల రక్షణ కొరకు కోట్లు వెచ్చించి మిషన్ కాకతీయ పథకాన్ని తీసుకువచ్చి చెరువు చుట్టుపక్కల హద్దులు వేయిం చడం జరిగింది కానీ ఆ పథకంలో భాగంగా చెరువు ప్రాంతంలో నామ మాత్రంగా ఎక్కడో ఒక కొంతమేర త్రవ్వి వదిలేయడం జరిగింది హద్దులు వేసినటువంటి ప్రాంతంలో కబ్జాలో ఉన్నటువంటి మిగతా 2లో..




# శ్రీ గణేష్ గెలుపు పట్ల విజయోత్సవ ర్యాలీ

- ముఖ్య అతిథిగా మైనంపల్లి హాజరయ్యారు
- 150వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ విజయవంతం

2


# అచ్చంపేటలో బీఆర్ఎస్ ఖాళీ అవుతోంది..



- మొన్న ఫుల్.. నేడు నిల్ కావస్తున్న బీఆర్ఎస్
- బీఆర్ఎస్ వద్దు కాంగ్రెస్ ముద్దు అంటూ చేరిన కౌన్సిలర్ నిర్మల

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ జూన్ 8:

ఒకప్పుడు అచ్చంపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ జెండా రెపరెపరులాడు తుండేది. ప్రస్తుతం రాజకీయ పరిణామాలు రోజురోజుకు తారుమారు కావడం పట్ల టిఆర్ఎస్ పూర్తి స్థాయిలో లేకుండా పోయే విధంగా అచ్చంపేటలో ఉండబోతుందనే మిగతా 2లో..



# అచ్చంపేటలో బిఆర్ఎస్ ఖాళీ అవుతుంది

(మొదటిపేజీ తరువాయి..)

విధంగా మారింది. అచ్చంపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి మరో జాలక్ తగిలింది. అచ్చంపేట పట్టణంలో రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో ఉత్సాహం మరింత రేపు తుంది. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన రెండవ వార్డ్ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అభిమానులు, కార్యకర్తలతో కలిసి శనివారం నాడు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజును సాధారణంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క ప్రజాపాలనకు, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రతి ఒకటి నెరవేరుస్తుండడంతో పాటు ప్రజా ప్రభుత్వానికి ఆకర్షితులై కార్యకర్తల అభీష్టం మేరకు వార్డు అభివృద్ధి దృష్ట్యా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నామని ఈ సందర్భంగా తెలిపాడు. ఈనెల 12న. జరిగే అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ అవిశ్వాస తీర్మానంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ ఓటు కీలకం అవుతుంది. అచ్చంపేట రాజకీయాలు రోజురోజుకు తారుమారు కావడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరడంతో కాంగ్రెస్ పార్టీలో మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు అన్నారు. నా వార్డు ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు వెళ్తారని కౌన్సిలర్ సుంకర నిర్మల బాలరాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా సుంకరి బాలరాజు సహ కుటుంబ సమేతంగా మద్దిమడుగు అంజనేయులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



# కంటోన్మెంట్ అభివృద్ధి శ్రీ గణేష్‌తోనే సాధ్యం

- విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 8:**

కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రవి, నాగరాజు, ఇటుక గోపి లు విజయోత్సరాలను పాల్గొని శ్రీ గణేష్ శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం శ్రీ గణేష్ తోని సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# శ్రీ గణేష్ గెలుపు పట్ల విజయోత్సవ ర్యాలీ

- ముఖ్య అతిథిగా మైనంపల్లి హాజరయ్యారు
- 150వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ విజయవంతం

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 8:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా శ్రీ గణేష్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సికింద్రాబాద్ రెజి మెంటల్ బజార్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్, బాబన్న, నందికంటి రవి ల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసాన్ని ప్రజలు కలిగి ఉన్నారని అందుకు ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ ను గెలిపించారని, సంక్షేమం కోసం ప్రభుత్వము సహకరిస్తుందని అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి గెలిపించినందుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్, బాబన్న , నందికంటి రవి 150వ డివిజన్ చెందిన వివిధ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. తెలంగాణ సాంప్రదాయాలకు అద్దం పట్టేలా డప్పులు, బోనాలు, నృత్యాల సందడితో కళాకారుల నృత్యాలతో ర్యాలీ అలరించింది. గోపాలపురం, రేజిమెంటల్ బజార్, సంగీత్ మీదగా ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్, మారేడ్‌పల్లి, వాల్మీకి నగర్ లో కాంగ్రెస్ పార్టీ యువ నేత సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ గెలుపు పట్ల విజయోత్సవ ర్యాలీని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీ విజయవంతంగా కొనసాగడంతో కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కబ్జా కోరల్లో వేములపల్లి చెరువులు

(మొదటిపేజీ తరువాయి..)

వ్యక్తులను ఏ ఒక్క వ్యక్తిని కూడా చెరువు కబ్జా నుండి బయటికి పంపి చెరువు రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

వేములపల్లిలోని నియమాత్ ఖాన్ ఖాన్ చెరువు:- వేములపల్లి లోని నియమాత్ ఖాన్ చెరువు 64 3 సర్వే నెంబర్లోని చెరువు దాదాపు 223 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉండేది దీనిని చుట్టుపక్కల రైతులు ఆక్రమించడంతో చివరకు 100 ఎకరాలకు కుదించకపోయినట్టు గ్రామంలోని ప్రజలు కొంతమంది అభిప్రాయం, అద్దంకి -నార్కెట్ పల్లి రోడ్డు వెంబడి ఉన్న రైతులైతే చెరువు మధ్యలో వరకు మట్టిని పూడ పోసి సేద్యం చేయడం ఇస్మయానికి గురిచేస్తుంది

**వేములపల్లిలోని చెరువు చిన్న చెరువు:-**

వేములపల్లిలోని చిన్న చెరువు వేములపల్లి నుండి తిమ్మారెడ్డి గూడెం ఊరు చివర వరకు విస్తరించి ఉన్నది ఈ చెరువు సర్వే నెంబరు 30 గల ఇది 354 ఎకరాల విస్తీర్ణంగాల ఈ చెరువు కూడా పూర్తిగా కబ్జాలకు గురై చివరికి 200 ఎకరాలకు కుదించుకుపోయింది

ఇలా రోజురోజుకు చెరువులు కబ్జాలకు గురవుతున్న కానీ ప్రభుత్వ ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు ఏమాత్రం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాజకీయ నాయకుల ఒత్తిడిలకు లోనై అటువైపు కూడా చూడకపోవడం విశేషం

చెరువు ఆక్రమణలను అరికట్టాలి :- మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పందిరి శ్రీనివాస్

చెరువు ఆక్రమంపై వేములపల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పందిరి శ్రీనివాస్ మాట్లాడుతూ చెరువు ఆక్రమంపై ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్నా కానీ నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఇదే అదునుగా కబ్జాకారులు రెచ్చిపోతుండడంతో చెరువు ఉనికి ప్రశ్నార్థకంగా మారాయని, ఈ కొత్త ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి కబ్జాలో ఉన్నటువంటి చెరువు భూములను స్వాధీన పరుచుకొని సాగు,త్రాగు మరియు మత్స్య పెంపకానికి తోడ్పడాలని ప్రభుత్వ అధికారులను ఆయన కోరారు.







# రామోజీరావు మృతికి ప్రగాఢ సంతాపం

- టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 08:**

రామోజీ సంస్థల అధినేత, మార్గదర్శి చిట్ ఫండ్స్, ఈనాడు మీడియా, పత్రిక, వ్యవస్థాపకులు పద్మ విభూషణ్ రామోజీరావు మృతికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా పత్రిక, మీడియా రంగంలో అనేక సంస్థల స్థాపించి వేల కుటుంబాలకు ఆశ్రయము కల్పించిన మహనీయులుగా అభిమానించారు. ఫోర్త్ఎస్టేట్గా పిలవబడే మీడియా రంగంలో నీతి నిజాయితీలకు తావిచ్చి అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగే విధంగా పనిచేశారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం స్థాపించబడిన తెలుగుదేశం పార్టీకి ప్రతి అభివృద్ధి పనికి అండగా నిలిచారన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరుకునే మహోన్నత వ్యక్తి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడాన్ని కొన్ని వేల కుటుంబాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాప కార్యక్రమంలో రాష్ట నాయకుల జడ రాములు యాదవ్, కాసుల సత్యం పార్లమెంటు మైనార్టీ సెల్ అద్యక్షులు మహమ్మద్ జానీ మియా, వేములపల్లి మండల అధ్యక్షులు జయ రామాచారి, మహిళా అధ్యక్షురాలు కలికాంబ, మాడుగులపల్లి మండల ప్రధాన కార్యదర్శి కట్ట అనంత రెడ్డి, ఆడవిదేవులపలి మండల్ ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, సీనియర్ నాయకులు నానక్ సింగ్, జాన్ రెడ్డి, టీ.డీ.పీ కార్యర్తలు పాల్గోన్నారు.

# రోడ్డుపై మురుగు నీటితో రాకపోకలకు అంతరాయం

- పైప్ లైన్ వేయడంలో బోర్డు ఇంజనీరింగ్ అధికారులు విఫలం
- పాఠశాలలు ప్రారంభం కాకముందుకే సమస్యను పరిష్కరించాలి

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ సికింద్రాబాద్ జూన్ 7:**

కంటోన్మెంట్ నియోజకవర్గం రెండో వార్డు ఇందిరమ్మ నగర్ 105వ గల్లిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరుతో, వేలాదిమంది ఈ రోడ్డుపై వెళ్తున్న పిల్లలు, పెద్దలు ఎంతో అవస్థలకు గురవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నహీమ్ తెలిపారు. ఈ సందర్భంగా నహీమ్ మాట్లాడుతూ... ఇటీవల నూతనంగా పైప్ లైన్ రోడ్డు వేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం, ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకే, ప్రధాన రోడ్డుపై మురుగునీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం కాకముందుకే, ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు సీఈవో మధుకర్ నాయక్ లు ప్రత్యేక చొరవ తీసుకొని, సమస్య పరిష్కరించాలని కోరారు.





# ఉచిత చేప మందు పంపిణీ

**సదాశివపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-భామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్):**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే మృగశిర కార్తె పురస్కరించుకొని ఈనెల 8న సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో అడేం మనోహర్ ఉచితంగా చేప మందు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. శనివారం ఉదయం ఏడు గంటలకు చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు అడేం మనోహర్ బ్రదర్స్ తెలియజేశారు. గత వంద సంవత్సరాల నుండి ఆడం కుటుంబ సభ్యులు చేప ప్రసాదం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. దగ్గు, అస్తమ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రతి సంవత్సరం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాల నుంచి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుండి వ్యాధిగ్రస్తులు వచ్చి చేపమందు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రధానం..**

గత 45 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం 5000 మందికి ఇప్పటివరకు మూడు లక్షల మందికి ఉచితంగా చేప మందును అందిస్తున్నందుకు అడేం మనోహర్ సేవలను గుర్తించి ప్రపంచ స్థాయిలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డును ఈనెల 8న అందజేయడం జరుగుతుందని ఆ సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ తెలిపారు.

# మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్‌కు మంగళ హారతులతో ఘన స్వాగతం

- కంటోన్మెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు శాంతి ఆధ్వర్యంలో

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 8:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా శ్రీ గణేష్ ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గంలోని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. పీకెట్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఆయనకు మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఆయన చేత కేక్ కటింగ్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా మహిళలతో కోలహాలంగా నెలకొంది. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు పుస్తకాల కవిత, కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శాంతి, 150వ డివిజన్ కాంగ్రెస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు ధనలక్ష్మి తో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 8వార్డుల అధ్యక్షులు 150వ డివిజన్ మహిళ అధ్యక్షులతో, నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొని శ్రీ గణేష్ కు ఆహ్వానం పలికి, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా కమిటీ నాయకురాలు మాట్లాడుతూ... శ్రీగణేష్ విజయానికి నియోజకవర్గంలో తాము తిరిగి విస్తృతంగా ప్రచారం చేశామని కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసాన్ని చూపి అత్యధికంగా ఓట్లు వేసి శ్రీ గణేష్ ను గెలిపించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. మహిళల సంక్షేమానికి శ్రీ గణేష్ వెన్నంటే ఉండి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గ మహిళ నాయకురాలు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.



